# 24

## సంఘము :

# దాని సంగీతము (2)

**సంగీతపు రకము – ఉదాహరణలు**

1. **ఆయన రాత్రి భోజనాన్ని నియమించినప్పుడు – ప్రభువును ఆయన శిష్యులును ఏమి చేశారు (మత్తయి 26:30)?**
2. **చెరసాలలో వేయబడినప్పుడు, పౌలును సీలయు తమ మనోభావాలను ఎలా వ్యక్తపరచారు (అపొ. 16:25)?**
3. **తానెలా పాడతానని పౌలు చెప్పాడు (1 కొరింథీ. 14:15)?**
4. **అన్యజనులలో క్రీస్తు ఎలా ఘనపరచబడాలి (రోమా 15:9; కీర్తన 18:49)?**
5. **హెబ్రీ. 2:12లో కీర్తన. 22:22 ఎలా నెరవేర్చబడింది?**
   అది నెరవేర్చబడినట్టు హెబ్రీయులకు రచయిత చెప్పలేదా?

**సంగీతపు రకము – ఆజ్ఞ**

1. **ఎఫెసీయులను పౌలు ఎలా హెచ్చరించాడు (ఎఫెసీ. 5:19)?**
2. **కొలస్సయులకు అతడు ఎలా ఆజ్ఞాపించాడు (కొలస్సీ. 3:16)?**
3. **హెబ్రీ క్రైస్తవులు ఏ ఫలమును సమర్పించవలసినవారై ఉన్నారు (హెబ్రీ. 13:15)?**
4. **యాకోబు ఆదేశాలను క్రైస్తవులందరికి యిమ్ము (యాకోబు 5:13).**

**పాటలు పాడాలి**

1. **పాడవలసిన మూడు రకాలైన పాటలను పేర్కొనుము (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16).**
   ఎ. "కీర్తనలు," "సంగీతములు" మరియు "ఆత్మ సంబంధమైన పాటల"ను నిర్వచించుము. "కీర్తన" అనేది దాని గుణాన్ని కీర్తనలనుండి పొందింది; "సంగీతము" అనేది దేవుని కీర్తించుటకు సంబంధించింది (అపొ. 16:25); "ఆత్మ సంబంధమైన పాటలు" అనేది పద్య రూపంలో రచించబడినదై "దేవుని మహిమపరచుటకు" మరియు "మానవుని అభివృద్ధిపరచుటకు ఉద్దేశింపబడింది."
   బి. అవి ఆరాధనలో ఎలా ఉపయోగింపబడాలి? అన్నియు పాడవలసినవే, వాయించటానికి కాదు.
   సి. ఆత్మ సంబంధమైన, ఇంద్రియ సుఖ సంబంధమైన మధ్య తరగతుల పాఠాలను నిర్వచించుము.

(1) ఆరాధనలో వీటిని ఉపయోగించవలెనా?
(2) శారీరక ఉద్రేకాన్ని కలిగించే పాటలను పాడవలెనా?

**పాటలు ఎలాగు పాడాలి**

1. **క్రైస్తవులు పాడుటకై సంపూర్ణంగా ఎలా సిద్ధపడియుండాలి (ఎఫెసీ. 5:18, 19; కొలస్సీ. 3:16)?**
2. **తానెలా పాడతానని పౌలు తెలిపాడు (1 కొరింథీ. 14:15)?**
   ఎ. ఆత్మతో పాడడమంటే అర్థమేమి?
   బి. మనస్సుతోను పాడుదునంటే అర్థమేమి?
   సి. ఒకడు ఆత్మతోను, మనస్సుతోను పాడేదెప్పుడు?
3. **పాడేటప్పుడు, యితర వ్యక్తిని ఎలా భావించాలి (ఎఫెసీ. 5:19ఎ)?**
   పాడేవారు "ఒకరితో నొకరు" మాట్లాడుకోవాలి – దేనిలో (ఎఫెసీ. 5:19ఎ)?
4. **హృదయం ఎలా పనిలో మునిగియుండాలి (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16)?**
5. **స్తుతి ఎవరివైపు మళ్లించాలి (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16)?**
6. **పాడుటలో, ఏ ఫలము అర్పించాలి (హెబ్రీ. 13:15)?**
   ఎ. "జిహ్వాఫలము" పాడుట కాదా (హెబ్రీ. 13:15)?
   అలా పాడడానికి వాయిద్యాలు ఎలా అంతరాయం కలిగిస్తాయి?
   బి. ఆధునిక నాట్య సంగీతం అంగీకారమైన స్తుతికి అంతరాయం కలిగిస్తుంది?
   సి. మధ్య తరగతి పాటలు అంగీకారమైన గానమునకు అంతరాయం కలిగిస్తాయి?
   డి. దేవుని నిర్బంధాలు గౌరవించిననేమి (ప్రకటన 22:14)?
   ఆయన వాక్యం పట్ల గౌరవం వాయిద్య సంగీతాన్ని నిషేధించదా?

**ఆలోచింపవలసిన పాయింట్లు**

1. **గాయక సమూహపు (పాట) పాడడం అంగీకారమైన స్తుతిని ఎలా లేకుండ చేస్తుంది?**
2. **కూలికి పెట్టుకున్న పాటగాళ్లు స్థానిక సంఘ గానాన్ని ఎలా దెబ్బతీస్తారు?**
3. **పాడవలసినదెవరు (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16; యాకోబు 5:13)?**
4. **ఆరాధనలో, పాడగల వ్యక్తి పాడకుంటే, అతడు దేవునికి అంగీకారంగా ఉంటాడా?**
5. **ఒకడు పాడలేనట్టయితే, ఆరాధనలో అతడెట్టి భాగాన్ని తీసికోవాలి?**
6. **పాడుట, ఆరాధనలో ప్రాముఖ్యమైన భాగమేనా (కీర్తన. 119:172; 1 యోహాను 5:17)?**
   ఎ. అలాటప్పుడు పాటల కార్యక్రమం వేరుగా రూపించబడడం తప్పు కాదా?
   బి. "మనస్సుతో" (గ్రహింపుతో) పాడడం దేన్ని తొలిగిస్తుంది?
   ఉత్తరాలు, పేపర్లు చదవడం, గుస గుసలాడడం, ఏవైనా తినడం అనేవాటిని

తొలిగిస్తాయి.

సి. పాటల కార్యక్రమానికి ఎలాటిది ఉపయోగించి దుర్వినియోగం చేయకూడదు?